క్లుప్తంగా

అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్‌ల విగ్రహావిష్కరణ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్: రాంనగర్ డివిజన్ కృష్ణానగర్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్ రామ్‌ల విగ్రహాలను కృష్ణానగర్ బస్తీ అధ్యక్షుడు వై.శాంతికుమార్ తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాలను శనివారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జైసింహలు ఆవిష్కరించారు. ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి స్వామిరావు, జాయింట్ సెక్రటరీ అంజి, కోశాధికారి సుదర్శన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాము, బస్తీ వాసులు ఎల్లయ్య, ప్రసాద్, విజయ్, శ్రీనివాస్, నరేష్, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

పీడిత ప్రజల గొంతుక డాక్టర్ కందాల శోభారాణి


మాట్లాడుతున్న ప్రొఫెసర్ లక్ష్మణ్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: పీడిత ప్రజల గొంతుకగా ప్రజల హక్కుల కోసం పోరాటం చేసిన డాక్టర్ కందాల శోభారాణి చిరస్మరణీయురాలని పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కందాల శోభారాణి సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ.. అసమానతలేని సమాజం కోసం ఆమె పరితపించారన్నారు. పోలవరానికి వ్యతిరేకంగా, ఆదివాసీలకు అండగా నిలిచిన ఆమె గొప్ప పోరాట యోధురాలన్నారు. స్త్రీ అణచివేతకు వ్యతిరేకంగా ఆమె ఉద్యమించిన తీరు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకై కృషి చేసినప్పుడే ఆమెకు నిజమైన నివాళి అన్నారు. సీనియర్ జర్నలిస్టు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాశం యాదగిరి, అరుణోదయ విమలక్క, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పోలా జనార్దన్, పీఓడబ్ల్యూ సంధ్య, చైతన్య మహిళా సంఘం నాయకురాలు జ్యోతి, శోభారాణి సహచరుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కానుకల పంపిణీ


రంజాన్ కానుకలను అందజేస్తున్న ఎమ్మెల్యే

నల్లకుంట: పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా నల్లకుంటలోని ఆయా మసీదుల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ముస్లింలకు రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం సర్వమత సమానత్వం పాటిస్తూ.. ప్రజలంతా తమ పండుగలను సంతోషంగా నిర్వహించుకునేందుకు తోడుగా నిలుస్తున్నారన్నారు. ముస్లిం మత పెద్దలు, స్థానిక ముస్లింలు పాల్గొన్నారు.


రంజాన్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ సందర్భంగా పేద ముస్లిం మైనార్టీలకు అందించే నిత్యావసర వస్తువులు, బట్టల కిట్లను శనివారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అడిక్‌మెట్ డివిజన్‌లో పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు సయ్యద్ అస్లాం, సత్యనారాయణ, మహ్మద్ అహ్మద్ తదితరులున్నారు.

అంబేడ్కర్ గొప్ప మానవతావాది



చిక్కడపల్లి: గొప్ప మానవతావాది అంబేడ్కర్ అని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జూలూరి రఘు అన్నారు. నవభారత్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం అంబేడ్కర్ జయంతి వారోత్సవాలను అశోక్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేడ్కర్ భారతీయుల గుండెల్లో ఎప్పటికి నిలిచిపోయే మహనీయుడని కొనియాడారు. అందరికీ స్వేచ్ఛ, సమానత్వం ఉండాలని ఆయన కోరుకున్నారన్నారు. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేడ్కర్ అన్నారు. ఏడాది కాలంగా లయన్స్ సేవలు నిర్వహిస్తున్న సైకాలజిస్ట్ హిప్నో పద్మాకమలాకర్‌ను ఈ సందర్భంగా సన్మానించారు. క్లబ్ రీజనల్ చైర్మన్ యాదయ్యగౌడ్, రామ్‌ప్రసాద్, జేటీ విద్యాసాగర్, నవభారత్ క్లబ్ అధ్యక్షుడు సీహెచ్ గోపాలకృష్ణ, లయన్ వినయ్, స్వరూపరాణి, కృష్ణవేణి, హర్ష, గీత, వాణి,. సుజాత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఐకమత్యంగా పనిచేయాలి

- నియోజకవర్గంలో గులాబీ జెండా నిండుగా ఉండాలి
- బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్


రాంనగర్ డివిజన్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ముషీరాబాద్ నియోజకవర్గంలో గులాబీ జెండాలు నిండుగా ఉండేలా కార్యకర్తలంతా ఐకమత్యంతో కృషి చేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కోరారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని వీఎస్‌టీ ఫంక్షన్‌హాల్‌లో రాంనగర్ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజెస్ అధ్యక్షతన జరిగింది. నిరంతరం ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఠా గోపాల్ లాంటి నాయకుడిని వదులుకుంటే మనకే నష్టమన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి తలసాని మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సికింద్రాబాద్ ఎంపీగా నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు.

◆ జీహెచ్‌ఎంసీ పరిధిలోని డివిజన్‌ల అభివృద్ధికి కృషి చేయాల్సిన బీజేపీ కార్పొరేటర్లు ఎక్కడ ఇసుక, ఇటుక పడితే అక్కడ మాత్రమే పని చేస్తున్నారని ఎద్దేవ చేశారు. నిత్యం మన మధ్య ఉండే ముఠా గోపాల్ నాయకత్వాన్ని ముషీరాబాద్ ప్రజలు మరింతగా బలపరచాలని ప్రజలను కోరారు.

◆ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్ర ప్రభుత్వం ప్రజలకు మొండి చేయి చూపిస్తే తెలంగాణలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తున్నామని అభిప్రాయపడ్డారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన బస్తీ నాయకులు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని గత 40 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నామని మంత్రికి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పోతరాజు విన్యాసాలు, లంబాడీల నృత్యాలు ఆకట్టుకున్నాయి. యువజన నాయకులు ముఠా జైసింహ, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు రావులపాటి మోజెస్, బీఆర్‌ఎస్ హైదరాబాద్ ఇన్‌చార్జ్ దాసోజు శ్రవణ్, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబుయాదవ్, రాష్ట్ర నాయకులు రాజేంద్రప్రసాద్‌గౌడ్, వెంకటకృష్ణ బబ్లూ, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ, ముచ్చకుర్తి ప్రభాకర్, మల్లేష్, ఎర్రం శేఖర్, శ్యామ్, పెంటారెడ్డి, ముక్తార్ హుస్సేన్, రామారావు, కళ్యాణ్‌నాయక్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న భగత్‌సింగ్‌నగర్ వాసులు


లంబాడా మహిళలతో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

క్షేత్రస్థాయిలో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి


'పల్లెపల్లెకు ఓబీసీ, ఇంటింటికీ బీజేపీ' కార్యక్రమంలో ఎన్.గౌతమ్‌రావు


కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

అంబర్‌పేట: క్షేత్రస్థాయిలో బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు సూచించారు. శనివారం గోల్నాక డివిజన్‌లో ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికి బీజేపీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. బీజేపీ నాయకులు మూల రవీందర్‌గౌడ్, ఎ.రమేష్, ఈశ్వర్, శ్రీధర్‌గౌడ్ తదితరులున్నారు.

కవాడిగూడ: కవాడిగూడ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన 'పల్లె పల్లెకు ఓబీసీ, ఇంటింటికీ బీజేపీ' కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌ముదిరాజ్, కవాడిగూడ అధ్యక్షులు చిత్రకుమార్‌గౌడ్ అన్నారు. శనివారం కవాడిగూడ డివిజన్‌లోని బండానగర్, మైసమ్మ బండ తదితర ప్రాంతాల్లో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ.. కరపత్రాలు పంపిణీ చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర నాయకులు పరిమళ్‌కుమార్, వెంకటేష్, ఎ.ప్రభాకర్‌గంగపుత్ర, శివరాజ్, సలంద్రి రమేష్‌యాదవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీకార రాజకీయాలను అంతం చేస్తాం : ఆమ్‌ఆద్మీ



కవాడిగూడ: అవినీతి అక్రమాలపై నిరంతరం గొంతెత్తి ప్రశ్నిస్తున్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు సీబీఐ విచారణకు సమన్లు జారీ చేయడం చట్టవిరుద్ధమని ఆమ్‌ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు. ఆప్ ఆట్టడుగు స్థాయి ఉనికిని చూసి బీజేపీ బయపడి క్రూరమైన దాడులకు పాల్పడుతుందని ఆరోపించారు. ఈ మేరకు శనివారం దోమలగూడలోని లిబర్టీలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. 'మోదీకి ఆదానీకి ఉన్న సంబంధాన్ని బీజేపీ బహిర్గతం చేయాలని' ఆయన డిమాండ్ చేశారు. మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం నిరాధారమైన ఆరోపణలు చేస్తూ.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సీబీఐ, ఆదాయపు పన్ను శాఖ వంటి కేంద్ర ఏజెన్సీలను ఉపయోగించుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. ఇలాంటి చర్యలకు తాము భయపడేది లేదని స్పష్టం చేశారు.

దోభీ మహాసంఘ్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా శంకర్


నియామక పత్రాన్ని అందజేస్తున్న అక్కినపల్లి లక్ష్మీనారాయణ తదితరులు

కవాడిగూడ: అఖిల భారతీయ దోభీ మహాసంఘ్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కవాడిగూడ లోయర్ ట్యాంక్‌బండ్ రజక కాలనీకి చెందిన తెలంగాణ రజక ఐక్యవేదిక వ్యవస్థాపకులు చిరుకలి శంకర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన నియామకాన్ని జాతీయ అధ్యక్షుడు కృష్ణకుమార్ కానోజియా ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం జాతీయ సలహాదారులు అక్కినపల్లి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పదవి అప్పగించిన జాతీయ అధ్యక్షుడు కృష్ణకుమార్ కానోజియా, జాతీయ ప్రధాన కార్యదర్శి జూపల్లి సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ స్థాయిలో చాకలి, రజక, దోభీ, వన్నర్, మండిపేలు, పుత్తరాయన్, రజక్, రాజ్‌పుత్‌దోభీ, ముస్లిం దోభీ తదితర కులస్తుల సమస్యలపై తనవంతు కృషి చేస్తూ.. జాతీయ తీర్మానానికి కట్టుబడి పనిచేస్తానన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రజక, ఆర్థిక సామాజిక, రాజకీయంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర అధ్యక్షులు చల్లా వీరేశం తదితరులున్నారు.

ఏఐసీఎఫ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా ఏకే గిడియోన్ బాబు



కాచిగూడ: ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ (ఏఐసీఎఫ్) తెలంగాణ రాష్ట్ర కో- ఆర్డినేటర్‌గా ఏకే గిడియోన్ బాబును నియమిస్తూ.. ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు గద్దపాటి విజయరాజు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ.. ఏఐసీఎఫ్ గత 26 ఏళ్లుగా దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా సాధనకై కృషి చేస్తుందని రాష్ట్రంలో క్రైస్తవ సమస్యల పరిష్కారం దిశగా ఏఐసీఎఫ్ పనిచేస్తుందన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా సీఎం కేసీఆర్ 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున అవిష్కరించడం అభినందనీయమన్నారు. తన నియామకానికి సహకరించిన ఏఐసీఎఫ్ రాష్ట్ర వ్యవహారాల పరిశీలకులు కర్రా వెంకట్‌నాథ్, రాష్ట్ర అధ్యక్షుడు ప్రదీప్ నారబోయినలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

అంబర్‌పేట: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటానని గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం డివిజన్‌లో జీహెచ్‌ఎంసీ 100 రోజుల ప్రజా సమస్యల పరిష్కారం ప్రత్యేక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కృషి చేస్తానన్నారు. వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.


గోల్నాక డివిజన్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ లావణ్య శ్రీనివాస్‌గౌడ్

అలరించిన సినీ సంగీత విభావరి


సన్మానిస్తున్న అతిథులు, నిర్వాహకులు

చిక్కడపల్లి: శ్రీనివాసనాయుడు పర్యవేక్షణలో జీపీ ఆర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆకట్టుకుంది. శనివారం త్యాగరాయగానసభలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాయకులు ఎంపిక చేసుకున్న చిత్ర గీతాలను మధురంగా ఆలపించారు. ప్రముఖ గాయకులు సీహెచ్ త్రినాథరావు ముఖ్య అతిథిగా పాల్గొని గాయనీగాయకులు రామకృష్ణ, శైలజలను అభినందించి సన్మానించారు. అఖిల, రజని, కామేశ్వరి, కృష్ణకుమార్, వేణుగోపాల్, మారుతీరామ్, కృష్ణమూర్తిలు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

కాచిగూడ: రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ చిన్నా నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉందానగర్ రైల్వే యార్డ్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి (45) రైలు ఢీకొని మృతి చెందాడు. మృతదేహాన్ని కాచిగూడ రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తవ్వి వదిలేసిన రోడ్డు పనులు ప్రారంభం


అచ్యుతరెడ్డి మార్గ్‌లో రోడ్డును చదును చేస్తున్న దృశ్యం



ముషీరాబాద్: అడిక్‌మెట్ డివిజన్ అచ్యుతరెడ్డి మార్గ్‌లో 45 రోజుల క్రితం నూతన రోడ్డు నిర్మాణం కోసం తవ్వి వదిలేయడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సాక్షి గురువారం 'తవ్వారు వదిలేశారు' అనే శీర్షికన ప్రచురించింది. దీనిపై స్పందించిన జీహెచ్‌ఎంసీ అధికారులు నూతన రోడ్డు నిర్మాణానికి పనులను ప్రారంభించారు. సుమారు 230 మీటర్ల ఈ రోడ్డును మొదట చదును చేసి లెవలింగ్ చేస్తున్నారు. ఆ తర్వాత శాశ్వత ప్రాతిపదికన వీడీసీసీ రోడ్డను వేస్తామని నెలరోజుల్లో ఈ రోడ్డు ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అధికారులు వివరించారు.


గురువారం సాక్షిలో ప్రచురితమైన కథనం

తాగునీటి సమస్యను పరిష్కరించండి


తాగునీటి సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమారమేష్ యాదవ్

కాచిగూడ: చెప్పల్‌బజార్‌లో గత కొంత కాలంగా తాగునీటి సమస్య అధికంగా ఉండటంతో శనివారం కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్ యాదవ్ సమస్యను జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కార్పొరేటర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని అవసరమైన ప్రాంతాల్లో నూతనంగా తాగునీటి పైపులైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీజేపీ నేతలు కన్నె రమేష్‌యాదవ్, వాసు, రేణుక, నాగు, భీమ్‌రాజ్, ఆర్.సంతోష్, ఎస్.రాము, బాలప్రసాద్, రవి యాదవ్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా సుల్తానా



నల్లకుంట: కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నల్లకుంటకు చెందిన ఇర్ఫానా సుల్తానా నియమితులయ్యారు. శనివారం కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామగిరి హరిబాబు, మహిళా విభాగం అధ్యక్షురాలు ఆకుల కవిలత ఆమెకు నియామపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఆర్గనైజేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, అధ్యక్షుడు, మహిళా విభాగం అధ్యక్షురాలు ఇతర కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ లక్ష్యాలను నెరవేర్చేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ అగర్వాల్, ఉపాధ్యక్షులు శివకుమార్, వల్లాల రవి, కార్యదర్శి మాతంగి సుగుణ రాజు, సంయుక్త కార్యదర్శి ఉప్పరి ప్రభాకర్, క్రిస్టోఫర్, మహవీర్ జైన్, సంజయ్ ఉన్నారు.

'లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలి'


స్నాతకోత్సవ వేడుకల్లో ట్రోఫీలను అందజేస్తున్న డాక్టర్ జయప్రకాష్ నారాయణ్

కాచిగూడ: ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగాలని లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. శనివారం కాచిగూడ బద్రుక కళాశాలలో పీజీ సెంటర్ విద్యార్థుల స్నాతకోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెంచుకుని ఉంటారని వారి కలలను నెరవేర్చాలని కోరారు. విద్యా సంస్థలు విద్యను అందించడంలో అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు.

◆ 2020 జాతీయ విద్యా విధానంలో భాగంగా విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. భవిష్యత్తు లక్ష్యాలతో యువత దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

◆ సమాజానికి పట్టభద్రులను అందించడంలో అధ్యాపకుల పాత్ర మరువలేనిదని కొనియాడారు. ఎంబీఏలో ప్రథమ స్థానంలో నిలిచిన హరిప్రసాద్, చంద్రకళలకు బద్రుక ట్రోఫీ, రెండో స్థానంలో నిలిచిన వైష్ణవికి శ్రీనివాస్ బద్రుకా ట్రోఫీని ప్రదానం చేశారు. బద్రుకా విద్యా సంస్థల గౌరవ కార్యదర్శి శ్రీ కిషన్ బద్రుకా, డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ అభిరామ కృష్ణ, పీజీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, ప్రొఫెసర్ వినుత తదితరులున్నారు.

'అవార్డుతో బాధ్యత మరింత పెరిగింది'


దళితరత్న అవార్డుల ప్రదానోత్సవం


సుశీల్‌రాజ్‌కు అవార్డును అందజేస్తున్న దృశ్యం


విఠల్‌రావుకు దళితరత్న అవార్డు అందజేస్తున్న మేడి పాపయ్యమాదిగ

కవాడిగూడ: దళితరత్న అవార్డులు తీసుకోవడం తమకు ఎంతో సంతోషంగా ఉందని అవార్డు గ్రహీతలు బీజేపీ దళిత మోర్చా అధికార ప్రతినిధి విఠల్‌రావు, సంఘ సేవకులు సుశీల్‌రాజ్‌లు పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్‌బండ్‌లోని బీఆర్ అంబేడ్కర్ భవన్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో సంఘ సేవకులు సుశీల్‌రాజ్‌కు షెడ్యూల్డు కులహక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ అధ్యక్షుడు రాజు ఉస్తాద్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరికృష్ణలు దళితరత్న అవార్డులను ప్రదానం చేశారు. నాయకులు ముచ్చ విజయ్‌కుమార్, జి.వేణుగోపాల్, సందీప్‌లు పాల్గొనగా.. బాబుజగ్జీవన్‌రామ్, అంబేడ్కర్ జయంత్యుత్సవ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ చైర్మన్ మేడిపాపయ్య మాదిగ, బీజేపీ దళిత మోర్చా నగర అధికార ప్రతినిధి మీసాల విఠల్‌రావుకు దళితరత్న అవార్డును అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ.. దళితరత్న అవార్డులు రావడం తమకు ఎంతో సంతోషంగా ఉందని ఈ అవార్డుతో బాధ్యత మరింత పెరిగిందన్నారు. తమకు అవార్డు అందజేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలి..


మంత్రి కొప్పుల చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న రమేష్ చంద్ర

కాచిగూడ: నూతన సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేరు పెట్టి సీఎం కేసీఆర్ చిత్తశుద్ధి చాటుకున్నారని, పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టి ప్రధాని తన చిత్తశుద్ధిని చాటుకోవాలని మాదిగ సంక్షేమ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గుండె రమేష్ చంద్ర అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా గుండె రమేష్ చంద్ర దళిత రత్న పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన కాచిగూడలో విలేకరులతో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నగరంలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ముదారి శ్రీనివాస్, శంకుల నరేష్, మేడిపూరి అంజయ్య, కలుమూరి నర్సయ్య, కావలి కాసయ్య తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా కాచిగూడ, విక్రమ్‌నగర్‌కు చెందిన పాండురంగ దళితుల అభివృద్ధి, సంక్షేమానికి చేసిన సేవలకు గుర్తింపుగా దళిత రత్న పురస్కారాన్ని ప్రభుత్వం అందజేసింది. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ హైదరాబాద్ జిల్లా డీవీఎంసీ సభ్యులుగా కొనసాగుతున్న పాండురంగ దళితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రజలకు అందించే విధంగా కృషి చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మేడి పాపయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రముఖ సామాజిక వేత్త, ఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షులు బొల్లి స్వామిని శనివారం సుందరయ్య పార్కులో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పలు సామాజిక కార్యక్రమల్లో భాగస్వాములైన ఆయనను ఈ నెల 14న రవీంద్రభారతిలో జరిగిన అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో దళితరత్న అవార్డు వరించింది. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. వాకర్స్ క్లబ్ సీనియర్ ఉపాధ్యక్షులు రాపర్తి సంతోష్‌గౌడ్, మాజీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్‌రెడ్డి, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, తమిళ్‌రాజు, బంగ్లా రాజు, పెయింటర్ కృష్ణ, రాజ్‌కుమార్ తదితరులున్నారు.


పాండురంగకు పురస్కారం అందజేత..

అంబర్‌పేట: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ప్రదానం చేసే దళితరత్న అవార్డు అంబర్‌పేటకు చెందిన బడుగు బాలకృష్ణ మాదిగ అందుకున్నారు. శుక్రవారం రవీంద్రభారతిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో అవార్డును స్వీకరించినట్లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అవార్డు కమిటీ చైర్మన్ మేడి పాపయ్య చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు బాలకృష్ణ వివరించారు.

పోస్టర్ ఆవిష్కరణ

చిక్కడపల్లి: 18వ శతాబ్దానికి చెందిన గొప్ప కూచిపూడి నాట్య కళాప్రక్రియ గొల్ల కలాపానికి ప్రాచుర్యం కలిగించాలనే ఉద్దేశ్యంతో ప్రముఖ సాంస్కృతిక సంస్థ నవ్యనాటక సమితి 65వ వార్షికోత్సవంలో భాగంగా గొల్లకలాపంపై వచ్చే నెల 6 నుంచి 8 వరకు మూడ్రోజుల పాటు వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షుడు విజయకుమార్, సమన్వయకర్త సుధామాల ప్రకటించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం నవ్యనాటక సమితి కార్యాలయంలో ట్రెజరీస్, అకౌంట్స్ డిప్యూటీ డైరెక్టర్ వసుంధర ఆవిష్కరించారు. నృత్యగురువులు రేణుకా ప్రభాకర్, వాణీరమణ పాల్గొన్నారు.